తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice
మంగళవారం, జనవరి 14, 2025 | సంపుటి-1 సంచిక-34 పేజీలు - 09
The Largest Readers Local Digital



జనం మెచ్చిన నేత

# అభివృద్ధి ప్రదాత

## పొలిటికల్ గేమ్ ఛేంజర్

## ఆల్‌రౌండర్ హరీష్‌రావు

- రాజకీయంలో చాణక్యుడు..
- పట్టువదలని విక్రమార్కుడు
- వ్యూహాల దిట్ట.. పార్టీకి అండాదండ
- కష్టకాలంలో పలికే పెద్దన్న
- ఎత్తులు పన్నితే ప్రతిపక్షాలకు పద్మవ్యూహమే
- హరీష్‌రావు రాజకీయ జీవితంపై సిరి ప్రత్యేక కథనం

జన హృదయనేత.. పొలిటికల్ ఆల్‌రౌండర్.. గేమ్ ఛేంజర్.. పార్టీలో తొలి అడుగు పడడానికి ముందు నుంచే ఉద్యమ కార్యాచరణలో మమేకమైన నాయకుడు.. తెలంగాణ సాధనలో కేసీఆర్ తర్వాత అంతగా ఉద్యమించిన ఉద్యమకారుడు.. కార్యకర్తకు కష్టమొచ్చిందంటే మరు క్షణంలో వాలిపోతారు.. పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటారు.. వ్యూహాల అమలులో దిట్ట.. వ్యూహం పన్నితే ప్రతిపక్షాలకు పద్మవ్యూహమే.. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అంటే సిద్దిపేట అని చెప్పుకునేలా చేశారు.. మంత్రిగా రాష్ట్రాన్ని అబివృద్ధిలో ఉరకలెత్తించారు.. కష్టసమయాల్లో బీఆర్ఎస్ కీలక నేతలకు వెన్నుదన్నుగా నిలిచారు.. నిలుస్తున్నారు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు.. ఆయన రాజకీయ ప్రస్థానంపై సంక్రాంతి పర్వదినం సందర్భంగా సిరి దినపత్రిక అందిస్తున్నస్పెషల్ స్టోరీ.

-(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

3

పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు 'సిరి'
సంక్రాంతి శుభాకాంక్షలు

**సెలవు**

సంక్రాంతి సందర్భంగా మా కార్యాలయాలకు మంగళవారం సెలవు. కావున బుధవారం (15-1-25) 'సిరి' సంచిక వెలువడదు. పునర్దర్శనం గురువారం.

-మేనేజింగ్ డైరెక్టర్



# జర జాగ్రత్త !

ఆకాశంలో తారల్లా ఎగిరే గాలిపటాలను చూసి మురిసిపోని వారు ఎవరైనా ఉంటారా! పతంగులను ఎగురవేసే సమయంలో ఏ మాత్రం ఆదమరిచినా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది.. డీల్ ..కీంచ్ .. పెంచ్ ..కట్..పతంగ్.. ఫట్ వంటి మాటలతో గాలిపటాలను చూస్తూ ముందుకెళ్తే ప్రమాదం బారిన పడవచ్చు. ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. - సిరి న్యూస్ /గుమ్మడిదల

2

# సంక్రాంతి సందడి

- ఘనంగా భోగి వేడుక
- నేడు మకర సంక్రాంతి, రేపు కనుమ



2



# రేవంత్ రెడ్డి తస్మాత్ జాగ్రత

- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వ్యవసాయ కూలీలందరికి వర్తింపజేయాలి
- లేదంటే గ్రామాల్లో కూలీలు తిరగబడుతారు..
- రైతులను కుడి ఎడమలుగా దగా చేస్తోంది
- రైతుల విషయంలో కాంగ్రెస్ పార్టీ మాటలు కోటలు దాటుతున్నాయి.. చేతలు గడపదాటడం లేదు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

9

# కదిలిన యంత్రాంగం



- సిరి కథనానికి స్పందించిన మిషన్ భగీరథ అధికారులు
- 10 నెలలుగా నిర్లక్ష్యంగా వదిలేసిన పైప్లైన్ మరమ్మత్తులు పూర్తి

సిరి ఎఫెక్ట్

మండల కేంద్రమైన కొల్చారంలో మిషన్ భగీరథ మెయిన్ లైన్ ఎన్. హెచ్ 765డి మెదక్ హైదరాబాద్ ప్రధాన రహదారి ప్రక్కనే పది నెలల నుంచి పైప్లైన్ లీక్ వల్ల మిషన్ భగీరథ నీరు కలుషితం అవుతుంది. ఈ సమస్యను సిరి వెలుగులోకి తేవడంతో స్పందించిన మండల ఏఈ మిషన్ భగీరథ బృందం సోమవారం నాడు లీకవుతున్న పైప్లైన్‌ను మరమ్మత్తు చేయించారు. ప్రస్తుతానికి తాత్కాలిక పనులు చేపడుతున్నామని, పదిరోజుల తర్వాత శాశ్వతంగా పరిష్కరిస్తామని మిషన్ భగీరథ ఏఈ అన్నారు.

- కొల్చారం, సిరి న్యూస్

# మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

- వారి అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా
- పారిశ్రామిక వాడలో మత్స్యకారుల పరిస్థితులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం
- సంక్రాంతి తర్వాత స్థానిక నాయకులతో కలిసి మంత్రికి లేఖ అందజేద్దాం
- నీలం మధు ముదిరాజ్
- ఇస్నాపూర్ మత్స్యకారులతో భేటీ..

9

